ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తావిభాగం

జాతీయ వార్తలు

తేదీ 26.09.2024 సమయం 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నేడు సియాచిన్ క్యాంపును సందర్శిస్తారు.

2. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేడు మహారాష్ట్రలోని పూణేలో 22,600 కోట్ల రూపాయల విలువైన పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు , శంకుస్థాపనలు చేస్తారు.

3. జమ్మూకశ్మీర్ శాసన సభ ఎన్నికల రెండోవిడత పోలింగు లో 54 శాతానికి మించి ప్రజలు ఓటు హక్కు వినియోగించుకున్నారు.

4. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో సంస్కరణలు చేపట్టాల్సిన అవసరం ఉందని భారత్ సూచించింది.

**PREZ – SIACHEN**:

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నేడు సియాచిన్ క్యాంపును సందర్శిస్తారు. పర్యటనలో భాగంగా ఆమె భద్రతా బలగాలతో ముచ్చటిస్తారు. --------NSD

**MORN. PM – MAHARASHTRA**:

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేడు మహారాష్ట్రలోని పూణే సందర్శిస్తారు. 22,600 కోట్ల రూపాయల విలువైన పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తారు. మెట్రో రైలును కూడా ప్రారంభిస్తారు. మేకిన్ ఇండియాలో భాగంగా నేషనల్ సూపర్ కంప్యూటింగ్ మిషన్ కింద దేశీయంగా 130 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేసిన పరం రుద్ర సూపర్ కంప్యూటర్లను ఆయన జాతికి అంకితం చేస్తారు. శాస్త్రీయ పరిశోధనలో విశేషంగా ఉపయోగపడే ఈ మూడు సూపర్ కంప్యూటర్లను పూణే, ఢిల్లీ, కోల్ కతాలో వినియోగిస్తారు. వాతావరణానికి సంబంధించిన పరిశోధనలకు ఉపయోగపడే వ్యవస్థను కూడా ప్రధాని ప్రారంభిస్తారు. 850 కోట్ల రూపాయలో దీనిని అభివృద్ధి చేశారు.

--------NSD

DAY. PM – SONIPAT

గత పదేళ్ళలో భారత్ పై ప్రపంచ దేశాల్లో విశ్వాసం గణనీయంగా పెరిగిందని ప్రధాన మంత్రి , బీజేపీ సీనియర్ నేత నరేంద్ర మోది అన్నారు. అవినీతి, బంధుప్రీతి నుంచి బయటపడ్డ భారత్, వేగంగా అభివృద్ధి సాధిస్తోందన్న విషయాన్ని ఇప్పుడు ప్రపంచమంతా నమ్ముతోందని ఆయన చెప్పారు. మన దేశం అతి త్వరగా అభివృద్ధి సాధిస్తుందని ప్రపంచ దేశాలు భావిస్తున్నాయన్నారు. ఎన్నో అంతర్జాతీయ కంపెనీలు

మన దేశంలో పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి కనబరుస్తున్నాయని మోది తెలిపారు. ఈ కంపెనీలు పెట్టుబడులు పెడితే రైతులు, యువతకు ఎంతగానో ఉపకరిస్తుందని, అందులో హర్యానాకు చెందిన వారు కూడా ఉంటారని ప్రధానమంత్రి ధీమా వ్యక్తం చేశారు. సోనీపట్ జిల్లాలోని గోహానాలో జరిగిన బహిరంగ సభలో మోది ప్రసంగిస్తూ, పరిశ్రమలు, వ్యవసాయ రంగాల్లో అత్యున్నత స్థానం సాధించిన రాష్ట్రాల్లో హర్యానా కూడా చోటు సంపాదించిందని కొనియాడారు. పారిశ్రామికీకరణ వల్ల పేదలు, రైతులు, దళితులకే అధిక లాభాలు కలుగుతాయని ప్రధాన మంత్రి వివరించారు. హర్యానా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు అనేక పారిశ్రామిక నగరాలను ఏర్పాటు చేయనున్నట్లు మోది హామీ ఇచ్చారు. హర్యానా క్రీడాకారులు ఒలింపిక్స్, పారా ఒలింపిక్స్ లో చక్కటి ఆటతీరు ప్రదర్శించారని మోది కొనియాడారు. 2036 ఒలింపిక్స్ కు భారత్ ఆతిథ్యమిచ్చేలా కృషి చేస్తున్నామన్నారు. హర్యానాలో బీజేపీపై విశ్వాసం క్రమక్రమంగా బలపడుతోందని, కాంగ్రెస్ ఆశలు సన్నగిల్లుతున్నాయని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ ఎక్కడ అధికారంలోకి వచ్చినా అక్కడ అవినీతి, బంధుప్రీతిని పెంచి పోషిస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ DNAలోనే రిజర్వేషన్లపై ద్వేష భావం ఉందని అందుకే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జమ్మూ కాశ్మీర్ శాసనసభ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నాయన్న ప్రధాన మంత్రి, ప్రజాస్వామ్య పండుగలో పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నందుకు కాశ్మీర్ యువతకు అభినందనలు తెలిపారు.

--------NSD

**Haryana_Gadkari:**

మరోవైపు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ కూడా హర్యానాలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కురుక్షేత్రలో జరిగిన బహిరంగ సభలో ప్రసంగించిన ఆయన,   అభివృద్ధికి ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇథనాల్ ప్లాంట్ల ఏర్పాటును ప్రస్తావిస్తూ, బీజేపీ ప్రభుత్వం రైతులను ఆహార ఉత్పత్తిదారులుగానే కాకుండా, జీవ ఇంధన ఉత్పత్తిదారులుగా కూడా తయారు చేయాలని భావిస్తోందన్నారు. ఇక ఇండియన్ నేషనల్ లోక్ నేతలు దళ్ జింద్ జిల్లాలోని జులానాలో ర్యాలీ నిర్వహించారు. అలాగే బహుజన్ సమాజ్ పార్టీ అధినేత్రి మాయావతి, శిరోమణి అకాలీ దళ్ అధినేత సుఖ్ బీర్ బాదల్ కూడా బహిరంగ సభల్లో పాల్గొంటారు. ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ నేత అరవింద్ కేజ్రీవాల్ కూడా మేహామ్ లో జరిగే బహిరంగ సభలో ప్రసంగిస్తారు.

--------NSD

**EC - J&K**:

జమ్మూకశ్మీర్ అసెంబ్లీ రెండోవిడత ఎన్నికల్లో 54 శాతానికి మించి పోలింగ్ నమోదైంది. రెండోవిడతో భాగంగా 26 నియోజకవర్గాల్లో ప్రశాంతంగా ఎన్నికలు జరిగినట్లు ఎన్నికల సంఘం  ప్రకటించింది. ఎన్నికల ప్రక్రియపై చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్, ఎలక్షన్ కమిషనర్లు జ్ఞానేశ్ కుమార్, డా.సుక్‌బీర్ సింగ్ సంధూ నిరంతరం పర్యవేక్షణ చేశారు. ఒకప్పుడు కశ్మీర్ లోయలో ఎన్నికలంటే భయం ఉండేదని, ఎన్నికలను బహిష్కరించిన సందర్భాలు కూడా ఉన్నాయని అయితే నేడు అక్కడ ప్రజాస్వామ్య పండుగ వాతావరణం నెలకొందన్నారు. కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల నడుమ పెద్ద ఎత్తున ఓటర్లు బారులు తీరి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని ఆయన

ప్రశంసించారు.  ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత కోసం అన్ని పోలింగ్ స్టేషన్లలో వెబ్ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.           -----NSD

**J&K LG- GRATITUDE:**

జమ్మూకశ్మీర్ లో ప్రజలు పెద్ద ఎత్తున బారులు తీరి ఓటు హక్కును వినియోగించడంపై జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్  మనోజ్ సిన్హా అభినందనలు తెలిపారు. రీసి, పూంచ్, రాజౌరీ, గండేర్బల్, బద్గామ్, శ్రీనగర్ లో భారీగా పోలింగ్ శాతం నమోదైందంటూ ఆయన సామాజిక మాధ్యమం వేదికగా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఎన్నికల అధికారులను, జమ్మూకశ్మీర్ పోలీసులను, భద్రతా బలగాలను అభినందించారు.   NSD

**J&K-LANGATE CONSTITUENCY PROFILE:**

జమ్మూకశ్మీర్ అసెంబ్లీ మూడో విడత ఎన్నికల కోసం అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. మొత్తం 40 నియోజకవర్గాల్లో అక్టోబర్ 1న  ఎన్నికలు జరగనున్నాయి. కీలకమైన లాంగేట్ నియోజకవర్గంలో ఎన్నికల సంఘం 143 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసింది. 15 మంది అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. లక్షా 20 వేల మందికి పైగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. అక్టోబర్ 8న ఫలితాలు ప్రకటిస్తారు.    NSD

**RIJIJU-100 DAYS:**

వక్ఫ్ సవరణ బిల్లును సమీక్షించేందుకు ఏర్పాటు చేసిన పార్లమెంటరీ సంయుక్త కమిటీ వచ్చే పార్లమెంటు శీతాకాల సమావేశాలు ప్రారంభమయ్యే తొలి వారంలోనే తన నివేదిక

సమర్పిస్తుందని మైనారిటీ వ్యవహారాల శాఖా మంత్రి కిరణ్ రిజిజు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ మేరకు కమిటీకి ఇంతవరకు కోటికి పైగా సలహాలు, సూచనలు అందాయని ఆయన తెలిపారు. నరేంద్ర  మోది ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో మైనారిటీ వ్యవహారాల శాఖ సాధించిన పురోగతిని ఆయన మీడియాకి వివరించారు.   తమ ప్రభుత్వం అన్ని వర్గాల వారి నుంచి అభిప్రాయాలు సేకరిస్తోందని, ఇది ప్రజాస్వామ్యానికి మంచి పరిణామమని రిజిజు అన్నారు. తమ ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి అన్ని చర్యలూ తీసుకుంటోందని, వారికి సురక్షిత వాతావరణాన్ని, మెరుగైన అవకాశాలను కల్పిస్తోందని చెప్పారు. గత వంద రోజుల్లో తమ మంత్రిత్వ శాఖ ఢిల్లీలో లోక్ సమ్వర్ధన్ పర్వ్ నిర్వహించి మైనారిటీ హస్త కళాకారులకు ప్రోత్సాహం అందించిందని రిజిజు తెలిపారు.   NSD

SC JUDGES:

న్యాయమూర్తులు చేసే ఒక సమాజం గురించి చేసే వ్యాఖ్యానాలకు తప్పుడు అర్థాలను ఆపాదించే ప్రమాదం ఉందని , కనుక జాగర్తగా ఉండాలని సుప్రీంకోర్టు హెచ్చరించింది. కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి ఒక విచారణ సమయంలో చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు వైరల్ కావడం పై దాఖలైన సుమోటో కేసుకు సంబంధించి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్, న్యాయమూర్తులు  సంజీవ్ కన్నా, బిఆర్ గవాయి, సూర్యకాంత్, రుషికేష్ రాయల్ తో కూడిన ధర్మాసనం విచారణ జరుపుతూ హెచ్చరిక చేసింది. న్యాయమూర్తుల విచారణ సమయంలో ముఖ్యంగా ఈ ఎలక్ట్రానిక్ మీడియా యుగంలో సంయమనం పాటించాలని కోరారు. ఒక లింగం, ఒక సమాజానికి వ్యతిరేకంగా న్యాయమూర్తి చేసిన వ్యాఖ్యలను కోర్టు వ్యతిరేకించిందని పేర్కొన్నారు.    NSD

**REV AIIMS-FOUNDATION DAY:**

గత పదేళ్ళలో దేశ ఆరోగ్య రంగం గణనీయమైన ప్రగతిని సాధించిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి ప్రతాప్ రావ్ జాధవ్ వెల్లడించారు. ఢిల్లీలో జరిగిన ఆల్ ఇండియా ఇన్ స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెన్స్ AIIMS 69వ వ్యవస్థాపక దినోత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. ప్రతి జిల్లాలోను మెడికల్ కాలేజీలు ప్రారంభించి, మెడికల్ సీట్ల సంఖ్యను పెంచేందుకు తమ ప్రభుత్వం చర్యలు తీసుకుందని ఆయన చెప్పారు. ప్రజలకు తక్కువ ధరల్లోనే వైద్య, ఆరోగ్య సేవలు అందించేందుకు ప్రభుత్వం పటిష్టమైన మౌలిక సదుపాయాల వ్యవస్థను ఏర్పాటు చేసిందని ప్రతాప్ తెలిపారు. ప్రజా సేవ కోసం ఎయిమ్స్ చేసిన కృషిని ఆయన కొనియాడారు. NSD

**REVANTH :**

బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఇన్సూరెన్స్, బిఎఫ్ఎస్ఐ, పై దృష్టి సారిస్తూ ఒక కొత్త నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ మాసాబ్ ట్యాంక్ లోని జవహర్ లాల్ నెహ్రూ ఫైన్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయం నుంచి ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ముఖ్యంగా గత దశాబ్ద కాలం నుంచి పెరుగుతున్న నిరుద్యోగం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. ఎంతో మందికి ఎంత ప్రయత్నించినా ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభించకపోవడం శోచనీయమని ఆయన అన్నారు. తెలంగాణలో నిరుద్యోగ సమస్యను ప్రజా ప్రభుత్వం తీవ్రంగా తీసుకుందని అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే 30 వేల ప్రభుత్వ ఉద్యగాలు అందించామని చెప్పారు. NSD

**PARAS** **MP-1**

**26.09.2024**

**PREZ - SIACHEN**

President Droupadi Murmu will visit Siachen Base Camp today. During her visit, President will interact with the Troops posted there.

**<><> CB/DIPENDRA/0339**

**PARAS** **MP-1**

**26.09.2024**

**MORN. PM - MAHARASHTRA**

Prime Minister Narendra Modi will visit Pune in Maharashtra **today**. He will inaugurate, lay the foundation stone and dedicate to the nation various projects worth over 22 thousand 600 crore rupees. Mr Modi will flag off the Metro train scheduled to run from District court to Swargate, Pune.

In line with his commitment to make India self-reliant in the field of Supercomputing technology, Prime Minister Modi will dedicate to the nation three PARAM Rudra Supercomputers worth around 130 crore rupees, developed indigenously under the National Supercomputing Mission. These supercomputers have been deployed in Pune, Delhi and Kolkata to facilitate pioneering scientific research.

Prime Minister Modi will also inaugurate a High-Performance Computing system tailored for weather and climate research. This project represents an investment of 850 crore rupees, marking a significant leap in India's computational capabilities for meteorological applications.

**<><> CB/DIPENDRA/0334**

**PARAS MP-I 26.09.2024**

**EC - J&K**

A voter turnout of 54.11 per cent was recorded till 7:00 PM yesterday in the second phase of Assembly elections in Jammu and Kashmir. Election Commission said, the voting was held for 26 Assembly Constituencies, peacefully without any incident of violence. Chief Election Commissioner Rajiv Kumar along with Election Commissioners Gyanesh Kumar and Dr. Sukhbir Singh Sandhu had maintained a constant supervision of the polling process to ensure that the polling is held in an incident free manner.

Rajiv Kumar said, the valleys and the mountains which had once witnessed fear and boycott, are now taking part in the democratic festivities. He said, strong security measures were in place creating a conducive environment for voters to cast their vote without fear or intimidation. Mr Kumar said, webcasting was done in all polling stations to ensure transparency of the voting process.

<><> CB/DIPENDRA/2408 HRS

**PARAS :: HK MP-I 26.09.2024**

**J&K LG-GRATITUDE**

Jammu and Kashmir Lieutenant Governor Manoj Sinha has extended hearty congratulations to the voters of second phase of Assembly Elections for turning out in large numbers to exercise their franchise yesterday. In a social media post, he congratulated voters of Reasi, Poonch, Rajouri, Ganderbal, Budgam and Srinagar for turning out in large numbers for exercising their right to vote.

Mr Sinha said, record voter turnout is a shining example of vibrant and progressive democracy. He appreciated the remarkable contribution of the election officials, J&K Police and security forces for smooth, free, fair and peaceful polling in all the 26 Assembly Constituencies in Phase-2 yesterday.

**SUNIL KOUL/SRINAGR/MAIL/0512**

**PARAS :: HK MP-I 26.09.2024**

**J&K-LANGATE CONSTITUENCY PROFILE**

In the Union Territory of Jammu and Kashmir, the focus has now shifted to the third phase of Assembly elections after the successful and incident free elections yesterday.

Langate is the Assembly Constituency going to polls in this phase for which polling is scheduled to take place on October 1. To know more, let's listen to our Srinagar Correspondent :

**(V/C-SUNIL KOUL)**

"***After the successful conduct of the elections in second phase yesterday, the campaigning is now gaining momentum in the areas where polling is scheduled for October 1 in the 3rd phase. A total of 40 Assembly Constituencies will go to polls in the phase among which Langate happens to be a key Assembly Constituency.***

***In the Constituency, a total of 1,20,493 voters which include 60,164 Male and 60,326 female voters. ECI has established 143 Polling stations in Langate Assembly Constituency where 15 candidates of various parties are in the fray. The prominent candidates are Irfan Sultan Panditpori of People's Conference, Khurshid Ahmad Sheikh of Awami Itehad Party who is the brother of Lok Sabha Member Parliament Engineer Radhid.***

***All the necessary arrangements have been made by the Election Commission to ensure smooth elections in the Constituency. THIS IS SUNIL KOUL FOR AKASHVANI NEWS FROM SRINAGAR.***"

**SUNIL KOUL/SRINAGAR/MAIL/0509**

**SC- JUDGES**:The Supreme Court today cautioned that judges should avoid casual comments which are misogynistic and prejudicial to any community. A 5-judge bench comprising Chief Justice of India DY Chandrachud, Justice Sanjiv Khanna, BR Gavai, Surya Kant and Hrishikesh Roy was hearing the suo motu matter relating to the viral clippings of the controversial comments made by Karnataka High Court Judge during hearings. At the same time, Court made several significant observations on need for judges to express restraint, particularly in the age of electronic media where there is wide reportage of court proceedings. The court said such comments were best eschewed and the Court recorded its disapproval of comments made by judge against a gender and a community. The bench emphasised in its order that the heart and soul of adjudication are impartiality and fairness. Judges must be guided by only values which are enshrined in Constitution, the bench reminded. NSD 13

**REVANTH:** Chief Minister Revanth Reddy launched a new skill development program focusing on Banking, Financial Services, and Insurance (BFSI) at Jawaharlal Nehru Architecture and Fine Arts University (JNAFAU) at Masab Tank in Hyderabad. Speaking on the occasion, the Chief Minister expressed concerned over the growing unemployment issue in the State, particularly over the last decade. He lamented despite significant efforts, job and employment opportunities have remained elusive for many. He said his people's government recognized that unemployment is a serious problem in Telangana and added within three months of coming to power, 30,000 government jobs were provided. He recalled a recent notification released for another 35,000 vacancies. He attributed the lack of jobs to the skills gap between graduates and industry requirements. The Chief Minister said tackle this issue, the government collaborated with BFSI to design skill programs tailored to industry needs. Reddy praised the BFSI sector for providing funds and support for the skill training program, which is expected to open up job opportunities in the banking, financial services, and insurance sectors. PN 15